

ధర్మ శాస్త్రాల సారం గాయత్రి

फोन न. 01334-260602

ధర్మ శాస్త్రాల సారం గాయత్రీ

గాయత్రీ మాత్రం ఒక అగాధ సముద్రం. దాని గర్భంలో దాగి ఉన్న రత్నాలను కనుగొనడం సమంజసమైన కార్యం కాదు. ఈ మహా సాగరం నుండి అందరూ తమ తమ ప్రజ్ఞ, యోగ్యత మరియు ఆకాంక్షలకు అనుగుణంగా రత్నాలను వెలికితీశారు. కానీ, ఆ అక్షయభాండాగారం అవతలి గట్టు ఎవరికీ దొరకలేదు. గాయత్రిలోని ఒక్కొక్క అక్షరం మరియు ఒక్కొక్క పదంలో ఎంత లోతైన జ్ఞానం దాగివుందో, దానిని తెలుసు కుంటూ ఉన్నత శిఖరాలకు చేరిన విద్వాంసుల కంటే కూడ అది ఇంకా కఠినంగా ఉంటుంది. అనేక ఋషులు, మహర్షులు మంత్రంలోని ప్రతి అక్షరం మీద విశేష వ్యాఖ్యానాలు చేశారు. తమ తమ దృష్టి కోణాలకు అనుగుణంగా గాయత్రీ

మంత్రంలోని పదాలకు అర్థాన్ని తీశారు. ఆ అర్థాలు ఎంత విస్తృతమైనవో, ఎంత మార్మికమైనవో ఈ చిన్న వాక్యాలలో చెప్పడం సాధ్యం కాదు. ఈ వాక్యాలలో గాయత్రీ మంత్రం యొక్క సర్వసులభ అర్థాన్ని సంక్షిప్తంగా ఇస్తున్నాము. దీనిద్వారా మంత్ర సామాన్య అర్థాన్ని సులభంగా తెలుసుకోవచ్చు రండి.-

ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥

ఓం-బ్రహ్మ

భూః- ప్రాణస్వరూపం

భువః- దుఃఖ నాశకుడు

స్వః- సుఖస్వరూపుడు

తత్-ఆ

సవితుః-తేజస్వి మరియు ప్రకాశవంతుడు

వరేణ్యం- శ్రేష్ఠుడు

భర్గో-పాపనాశకుడు

దేవస్య-దైవస్వరూపుడు

ధీమహి- ధారణ చేయండి

ధియో- బుద్ధిని

యో- ఆ

నః- మా యొక్క

ప్రచోదయాత్ -ప్రేరేపించుగాక.

అర్థం- ఆ ప్రాణ స్వరూపుడు, దుఃఖ నాశకుడు, సుఖ స్వరూపుడు, శ్రేష్ఠుడు, తేజస్వి పాపనాశకుడు, దేవ స్వరూపుడు, బ్రహ్మను మేము ధారణ చేయుచున్నాము. ఆయన మా యొక్క బుద్ధిని (సన్మార్గంలో) ప్రేరేపించుచున్నాడు.

ఈ అర్థాన్ని పరికిస్తే ఇందులో మూడు సత్యాలు తెలుస్తాయి. (1) ఈశ్వరుని గుణ

చింతన. (2) ఈశ్వరుని మన లోపల ధారణ చేయడం. (3) సద్బుద్ధి ప్రేరణ ప్రార్థన. ఈ మూడు విషయాలు అసాధారణ మహిమగలవి.

మనిషి ఏ విధంగా ఆలోచిస్తాడు, ఏ వస్తువుల చింతన చేస్తాడో, ఏ తత్త్వాల మీద ధ్యాస, ఏకాగ్రత కలిగివుంటాడో, అవన్నీ నెమ్మది నెమ్మదిగా ఆ చింతన చేసేవారి మనోభూమిలో స్థిరపడి వృద్ధిని పొందుతూ ఉంటాయి. ఆలోచనా విజ్ఞాన విస్తృత వివేచన ఇక్కడ చేయడం లేదు. అయితే దాని సారవంతమైన సిద్ధాంతాలను మనం అర్థం చేసుకోవాలి. ఏ విషయాల మీద చిత్త ఏకాగ్రత కలుగుతుందో ఆ దిశలోనే మన మానసిక శక్తులు ప్రకాశిస్తాయి. తమ అద్భుత సామర్థ్యంతో సూక్ష్మ లోకం నుండి మనిషికి నానా రకాల అంతరంగ - బహిరంగ, దృశ్య-

అదృశ్య సహకారాన్ని అందించి ఆ మార్గంలో విజయాలు లభించే సాధనాలు, ఉపకరణాలను తీసుకొస్తాయి. చింతనకు అలాంటి మహత్యం గొప్పదనం వున్నాయి. ధ్యాన యోగ మహిమ ఎవరికీ దాచిపెట్టబడలేదు.

గాయత్రీ మంత్ర ప్రథమ భాగంలో కొన్ని ఈశ్వరుని గుణాల చింతన ఉన్నది. అవి మానవ జీవితానికి అత్యంత మహోత్యం గలవి. ఆనందం, దుఃఖాల నాశనం, శ్రేష్ఠత్వం, తేజస్సు, నిర్భయం మరియు ఆత్మ యొక్క సర్వవ్యాపిత, "ఆత్మవత్ సర్వ భూతేషు" అనే నమ్మకం మీద ఏకాగ్రతతో ధ్యానాన్ని కేంద్రీకరిస్తే మస్కిష్కం ఈ తత్వాలను తనలో వృద్ధి చేసుకుంటుంది. మనసు వీటి వైపు ఆకర్షింపబడి అభ్యసించే వాటి ఆధారంగానే పనిచేస్తుంది. ఆత్మ ఆత్మ యొక్క

వున్నది. మాకు సాత్విక బుద్ధిని ప్రసాదించాలి. మా మస్తిష్కాన్ని చెడు ఆలోచనలు, కుసంస్కారాలు, నీచ కోరికల నుండి దుర్భావనల నుండి రక్షించి, సత్వ గుణ ఋతంభరా బుద్ధితో, వివేకంతో, మంచి జ్ఞానంతో నింపాలి.

ఈ ప్రార్థనలో ప్రథమ భాగంలో చెప్పిన దివ్యగుణాలను పొందడానికి, రెండవ భాగంలో చెప్పిన బ్రహ్మను ధారణ చేయడానికి, మన బుద్ధిని సాత్వికంగా, ఆదర్శాలను ఉన్నతంగా చేసుకొని ఉన్నత దార్శనిక ఆలోచనా ధారలను స్మరిస్తూ కోరికల వూపుతో నాట్యం చేసే దుర్బుద్ధిని మానసిక లోకం నుండి బహిష్కరించాలి. అనే ఉపాయం ఇవ్వబడింది. బుద్ధిలో కల్మషం దూరమయ్యే కొలది దివ్యగుణ సంపన్నుడైన పరమాత్మ అంశలు తమకు తామే వృద్ధి చెందుతూ

వుంటాయి. అదే అనుపాతంలో లౌకిక, పారలౌకిక ఆనందాలు కూడా అభివృద్ధి చెందుతాయి.

గాయత్రీ మంత్ర గర్భంలో వున్న పైన చెప్పిన సత్యాలలో జ్ఞానం, కర్మ, ఉపాసన, మూడూ వున్నాయి. సద్గుణాల చింతన జ్ఞానము. బ్రహ్మాను ధారణ చేయడం కర్మ. సాత్విక బుద్ధి, అభీష్టాన్ని పొందే క్రియా ప్రణాళిక మరియు ఉపాసన. వేదాలలోని అన్ని మంత్రాలు ఈ సత్యాన్ని విస్తారంగా ప్రకటించడానికి ఆవిర్భవించాయి. వేదాలలో జ్ఞానం, కర్మ, ఉపాసన ఈ మూడు గుణాల వర్ణనే వ్యావహారికంగా, సంక్షిప్తంగా, సర్వాంగ పూర్ణంగా వున్నది. ఈ నిజాన్ని, ఈ బీజాన్ని సహృదయంతో నిష్ఠా శ్రద్ధలతో అంతఃకరణంలో చొప్పించుకోవడానికి చేసే ప్రయత్నమే గాయత్రీ ఉపాసన. ఈ ఉపాసనతో సాధకునికి

అన్నిరకాలుగా శుభమే శుభము.

పరమాత్ముని ప్రార్థించే సర్వోత్తమ మంత్రం గాయత్రి. ఇందులో సంసారంలో, ఈ జీవితంలో అన్నింటికంటే గొప్పదైన వస్తువు పరమాత్ముని నుండి యాచించబడింది. బుద్ధి ప్రగతి సన్మార్గంలో ఉండాలి. ఇది ఈశ్వరుని పొందడం. ఈశ్వరుని కృపకు ప్రత్యక్ష చిహ్నంగా భావించవచ్చు. ఈ మంత్రం ద్వారా ఋషులు మన ధ్యానాన్ని అన్నింటి కంటే గొప్పదైన ఈశ్వర ప్రాప్తి వైపు ఆకర్షింప చేశారని నమ్మవచ్చు. గాయత్రి ప్రతిష్ఠ అంటే సద్బుద్ధి ప్రతిష్ఠ. గాయత్రీ మార్గం మన బుద్ధిని శుద్ధి చేసుకోవడం, అందులో దూషిత దృష్టి కోణాన్ని తొలగించి దూరదృష్టిగల దృష్టి కోణాన్ని స్థాపించడం.

ఈ లక్ష్య సాధనకు పరమాత్మ సహకారాన్ని కోరే ప్రార్థన ఈ మంత్రంలో చేయబడింది.

గాయత్రీ మంత్రంలో సంబోధించబడిన పరమాత్ముని గుణాలు మానవ జీవనానికి అత్యంత అవసరమైనది. సవిత, వరేణ్యం, భర్గ, దేవ ఈ నాలుగు పదాలలో తేజస్విగా, ప్రతిభావంతుడిగా, శక్తి శాలిగా, శ్రేష్ఠుడుగా, సంయమనశీలుడుగా, సేవకుడిగా, తయారయ్యే శిక్షణ వున్నది. పరమాత్మ ఈ గుణాలు కలవాడు. ఈ గుణాలే గాయత్రీ ఉపాసకులలో రావాలి. ఇందువలననే వాటి గురించిన సంకేతాలే ఈ మంత్రంలో ఇవ్వబడ్డాయి. తరచుగా ఈ విశ్లేషణలతో పరమాత్మను స్మరిస్తూ వుండడంతో అలాంటి సంస్కారాలే మనసులో పాదు కుంటాయి. ఈ విధంగా గాయత్రీ ఉపాసకులు

శ్రేష్ఠత్వ దిశగా ముందుకు సాగుతారు.

ఇది గాయత్రీ యొక్క స్థూల అర్థము. దానిని సూక్ష్మరూపంలో చూస్తే ఈ 24 అక్షరాలలో ప్రపంచంలోని సమస్త విద్యలు, కళలు, శక్తులు మరియు సంపదలను హస్తగతం చేసుకోగలిగే సారవంతమైన రహస్యాలు దాగివున్నాయి.

శ్రేష్ఠత్వ దిశగా ముందుకు సాగుతారు.

ఇది గాయత్రీ యొక్క స్థూల అర్థము. దానిని సూక్ష్మరూపంలో చూస్తే ఈ 24 అక్షరాలలో ప్రపంచంలోని సమస్త విద్యలు, కళలు, శక్తులు మరియు సంపదలను హస్తగతం చేసుకోగలిగే సారవంతమైన రహస్యాలు దాగివున్నాయి.